

పెగడపల్లిలో క్యూలో నిల్చున్న మహిళలు



బోధన్‌లో నిరసన తెలుపుతున్న గోసంబస్తీ వాసులు



వెంకటాపూర్‌లో ఓటేసిన జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు



బోధన్ మండలం ఏరాజ్‌పల్లిలో క్యూలో నిల్చున్న ఓటర్లు

పోలింగ్ ప్రశాంతం

- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు • బోధన్, నవీపేటలో స్వల్ప లాఠీచార్జి
- డొంకేశ్వర్ మండలం అన్నారం, దత్తాపూర్‌లో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు

పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్మూర్ పట్టణం కోటార్మూర్, మాక్లూర్ మండలం వల్లభాపూర్, బాల్కొండ నియోజకవర్గంలోని పలు పోలింగ్‌కేంద్రాల్లో ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించాయి. ఈవీఎంలు నెమ్మదిగా పనిచేయడం, ఓటర్లు పెద్ద సంఖ్యలో సాయంత్రం వేళలో పోలింగ్ కేంద్రాలకు రావడంతో డొంకేశ్వర్ మండలం అన్నారం, దత్తాపూర్‌లో రాత్రి 8గంటల వరకు పోలింగ్ కొనసాగింది. నవీపేటలోని పోలింగ్ కేంద్రంలో ఓ పురుష ఓటరు సొమ్మసిల్లి పడిపోగా, బోధన్‌లో ఓ మహిళా ఓటరు ఫిట్స్‌తో పడిపోయింది. క్యూలో నిలబడిన మిగతా ఓటర్లు వారికి సపర్యలు చేశారు. వేల్పూర్‌కు చెందిన దంపతులు ముంబై నుంచి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోగా, డొంకేశ్వర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన యువతి ఓటు నందిపేటలో నమోదకావడంతో ఆమె 14 కిలోమీటర్లు ప్రయాణించి ఓటు వేసింది. బోధన్ పట్టణంలోని గోసంబస్తీ కాలనీవాసులు తమ కాలనీని అభివృద్ధి చేయలేదని, తాము ఓటు వేయబోమని నిరసన తెలిపారు. అడిషనల్ డీసీపీ గిరిరాజ్ వారిని సముదాయించడంతో ఓట్లు వేశారు.



బాల్కొండలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

క్లుప్తంగా

ఓట్లు గల్లంతు



నందిపేట్‌లో ఓటువేసిన అన్నారం గ్రామానికి చెందిన ప్రియాంక

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో ఓట్లు గల్లంతయ్యాయి. అన్నారం గ్రామానికి చెందిన అట్టోలి ప్రియాంకకు ఇటీవల ఓటు హక్కు వచ్చింది. అయితే, ఓటరు కార్డుపై అన్నారం గ్రామం చిరునామా ఉన్నప్పటికీ గ్రామానికి సంబంధించిన జాబితాలో పేరు లేదు. దీంతో ఆందోళనకు గురైన ప్రియాంక తన ఓటు ఎక్కడుందోనని ఆరా తీసి నందిపేట్ మండల కేంద్రంలో ఉన్నట్లు గుర్తించింది. వెంటనే 14 కిలోమీటర్లు ప్రయాణం చేసి నందిపేట్‌లో తన ఓటు హక్కును వినియోగించుకుంది. అదే విధంగా డొంకేశ్వర్‌కు సంబంధించిన కొంతమంది ఓటర్ల పేర్లు నడ్కుడలో, నడ్కుడకు చెందిన వారి పేర్లు డొంకేశ్వర్ ఓటరు జాబితాలో నమోదయ్యాయి. అలాగే చిన్నయానం ఓటర్ల పేర్లు గాదేపల్లి పోలింగ్ స్టేషన్‌లో కాకుండా సిర్పూర్‌లో నమోదుకావడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలు



మోర్తాడ్(బాల్కొండ): ఓటు వేసేందుకు వచ్చిన వారు అస్వస్థతకు గురైతే వారికి వెంటనే వైద్య చికిత్స అందించేందుకు పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని 1,549 పోలింగ్ బూత్‌లలో ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్‌ఎంలతో వైద్యారోగ్య శాఖ శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సైతం అందుబాటులో ఉంచింది. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందికి టీఏ, డీఏ చెల్లిస్తారో లేదో అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఓటేసిన మేడపాటి దంపతులు



బోధన్: పట్టణంలోని విజయమేరి హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఓటు వేశారు. ప్రకాశ్‌రెడ్డి దంపతులతోపాటు వారి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

శబరిమలకు పాదయాత్ర



వర్ని: వర్ని కి చెందిన ఐదుగురు అయ్యప్ప మాలధారులు శబరిమలకు గురువారం పాదయాత్ర ప్రారంభించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా బయల్దేరారు. 41 రోజులపాటు 1600 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి జనవరి 11వ శబరిమలకు చేరుకుంటామని గురుస్వామి గంగాధర్ తెలిపారు.

ఓటేసిన అభ్యర్థులు

సాక్షి నెట్‌వర్క్ : ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆర్మూర్ పట్టణ శివారులోని మామిడిపల్లిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, పొద్దుటూరి వినయ్‌రెడ్డి, అంకాపూర్‌లో బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోధన్ పట్టణంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి షకీల్, నవీపేట మండలం మోకాన్‌పల్లిలో బీజేపీ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డి, సిరన్‌పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి తమ ఓట్లు వేశారు. వేల్పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి, కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలో బీజేపీ అభ్యర్థి అన్నపూర్ణమ్మ, మెండోరా మండలం సావెల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఆర్మూర్ మున్సిపల్‌చైర్‌పర్సన్ పండిత్ వినిత



పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌లో మందకొడిగా ప్రారంభమై..



ఆలూర్ మండలం కల్లెడిలో..



వేళ్లపై సిరాగుర్తును చూపుతున్న వృద్ధులు

ఆర్మూర్/ఆర్మూర్ టౌన్/పెర్కిట్/డొంకేశ్వర్/మాక్లూర్: ఆర్మూర్ నియోజకవర్గంలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమై ఊపందుకుంది. చలికాలం కావడంతో ఉదయాన్నే పోలింగ్ కేంద్రానికి వచ్చేందుకు ఓటర్లు ఆసక్తి చూపకపోవడంతో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కేవలం 8శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలకు క్రమంగా ఓటర్లరాక పెరగడంతో మధ్యాహ్నానికి పోలింగ్ పుంజుకుంది. కొట్మార్మూర్‌లోని 30వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈవీఎం గంటపాటు మొరాయించింది. ఎన్నికల సిబ్బంది మరమ్మతు చేసి మళ్లీ పోలింగ్‌కు సిద్ధం చేశారు. సాయంత్రం 5గంటల వరకు పోలింగ్‌కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఆర్మూర్ పట్టణంతోపాటు ఆర్మూర్, నందిపేట, మాక్లూర్, ఆలూర్, డొంకేశ్వర్ మండలాల్లో 217 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్మూర్ ఏసీపీ జగదీశ్ చందర్ పోలింగ్‌కేంద్రాల వద్ద తమ బలగాలు, అదనపు పోలీసు బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు. పలు కేంద్రాల వద్ద అన్ని పార్టీల నాయకులు ఒకేచోట గుమిగూడడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. పలుచోట్ల గుమిగూడిన నాయకులు, ప్రజలను పోలీసులు చెదరగొట్టారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. ఓటర్లు ఎక్కువగా ఉండి పోలింగ్ కేంద్రం ఒక్కటే ఉన్న దత్తాపూర్, అన్నారం గ్రామాల్లో పోలింగ్ నెమ్మదిగా సాగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం బారులు తీరారు. ఈవీఎంలు నెమ్మదించడంతో దత్తాపూర్, అన్నారం గ్రామాల్లో రాత్రి ఎనిమిది గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మాక్లూర్ మండలం వల్లభాపూర్‌లో అరగంటపాటు ఈవీఎం మొరాయించింది. జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు తన స్వగ్రామం వెంకటాపూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో పోలింగ్ సరళిని ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేశ్ రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి సతీమణి రజిత పరిశీలించారు.

బాన్సువాడ నియోజకవర్గంలో..



వర్ని/రుద్రూర్: బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని వర్ని, చందూర్, మోస్రా, కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల్లో ఓటింగ్ ప్రశాంత్ కొనసాగింది. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వర్ని మండలంలోని సిద్దాపూర్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ వారిమధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళి తెలుసుకున్నారు. రుద్రూర్ మండలంలో 83శాత, కోటగిరి మండలంలో 81శాతం, పోతంగల్ మండలంలో 82 శాతం పోలింగ్ నమోదైంది. పోతంగల్ మండలం కొడిచర్లలో బాన్సువాడ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి నీరడి ఈశ్వర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బోధన్‌లో స్వల్ప లాఠీ-చార్జి



బోధన్ మండలం బర్దీపూర్‌లో క్యూలో నిల్చున్న ఓటర్లు



నవీపేటలో నాయకులను చెదరగొడుతున్న పోలీసులు



పెగడపల్లిలో మొదటి ఓటు వేసిన యువకులు

బోధన్‌టౌన్/బోధన్‌రూరల్/నవీపేట/రెంజల్ (బోధన్): బోధన్ పట్టణంలో రెండుచోట్ల, నవీపేటలోని బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం పరిసరాల్లో స్వల్ప లాఠీచార్జి జరిగింది. బోధన్ పట్టణంలోని విజయ మేరి పాఠశాల పోలింగ్ బూత్, అచన్‌పల్లిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒకే చోట ఉండి వాగ్వాదానికి దిగడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. తమ వార్డును అభివృద్ధి చేయలేదని, తాము ఓటు వేయబోమని నిరసన తెలిపారు. కాలనీలోకి ఎవ్వరూ రాకుండా ముళ్లపొదలను రోడ్డుపై వేశారు. సమాచారం తెలుసుకున్న అడిషనల్ డీసీపీ గిరిరాజ్ కాలనీ వాసులతో మాట్లాడి సముదాయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడంతో వారందరూ ఓట్లు వేశారు. ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ తన కుటుంబ సభ్యులతో పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీపీతోపాటు పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, కొడుతున్నారని ఆరోపించారు. పెంటాఖుర్దుతోపాటు పట్టణంలోని పలుచోట్ల ఈవీఎంలు నెమ్మదిగా పనిచేస్తున్నాయని రిటర్నింగ్ అధికారికి తెలిపినా స్పందన లేదన్నారు. అనంతరం పోలింగ్ సరళిని పరిశీలించారు. బోధన్ మండలంలోని పెగడపల్లిలో ఏజెంట్ల విషయంలో స్వల్ప వివాదం చోటుచేసుకోగా, పోలీసులు సమస్యను పరిష్కరించి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. రెంజల్ మండలంలో ఉదయం 10గంటల తరువాత పోలింగ్ పుంజుకుంది. దూపల్లిలో పలువురు వృద్ధుల ఓట్లు గల్లంతు కావడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



పెంటకలాన్‌లో ఓటేసిన వృద్ధురాలు



ఆర్మూర్‌లో తొలి ఓటు వేసిన యువతులు



ఆర్మూర్‌లో పోలింగ్ సమయం ముగియడంతో ఓటరును వెనక్కి పంపిస్తున్న పోలీసులు

బాల్కొండలో బారులు తీరిన ఓటర్లు



హాసాకొత్తూర్‌లో వృద్ధురాలు..



పడగల్‌లో దివ్యాంగుడిని తీసుకెళ్తున్న గ్రామస్తులు

భీమ్‌గల్/బాల్కొండ/వేల్పూర్: ఓటర్లు బాల్కొండ నియోజకవర్గంలో బారులు తీరారు. 79.31 శాతం పోలింగ్ నమోదైంది. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కొద్దిగా ఆలస్యమైంది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు పోలింగ్ సరళిని పరిశీలించారు. మెండోరా మండలం సావెల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 73 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును నియోగించుకున్నారు. వేల్పూర్‌లో వేముల ప్రశాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతోకలిసి ఓటు వేశారు. ముంబైలో ఉండే వేల్పూర్‌కు చెందిన అరుణ్, ఉమా దంపతులు గ్రామానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేల్పూర్‌లోని 230 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు ఎక్కువగా ఉండడంతో ఓటింగ్ సమయం ముగిసిన తర్వాత కూడా ఓటర్లు లైన్‌లో నిలబడ్డారు. లక్కోరాలోని పోలింగ్‌బూత్‌లో ఈవీఎం మొరాయిండంతో పోలింగ్ సుమారు 45 నిమిషాలు ఆలస్యమైంది. మరో ఈవీఎంను తెప్పించి ఓటింగ్ కొనసాగించారు. కమ్మర్‌పల్లిలో 80 శాతం పోలింగ్ నమోదైంది. మండలంతోపాటు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండ లం మానాల, తండా ల్లో కలిపి 33,389 మంది ఓటర్లు ఉండగా, 26632 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – యానిమల్ (తెలుగు)- 11.00, 6.10; సమ్ బహదూర్ (హిందీ)-3.00, 10.10
- స్క్రీన్-2 – యానిమల్ (తెలుగు)- 9.00, 1.00, 5.00, 9.00
- స్క్రీన్-3 – యానిమల్ (హిందీ)- 10.00, 2.00, 6.00, 10.10
- స్క్రీన్-4 – కాలింగ్ సహస్ర (తెలుగు)- 1.15, ఉపేంద్రగాడి అడ్డా (తెలుగు) 4.20, అథర్వ (తెలుగు)-7.10, విక్రమ్‌రాథోడ్ (తెలుగు)-9.45



డొంకేశ్వర్ మండలం దత్తాపూర్‌లో రాత్రి సమయంలో ఓటర్ల క్యూ



చౌట్‌పల్లిలో ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి దంపతులు..



కమ్మర్‌పల్లిలో..

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899